784) దేవగాంధారి

ప॥ దైవము నీవే యిక దరి చేరుతువుగాక। జీవులవసము గాదు చిక్కిరి లోలోననే॥

చ॥ పుట్టుట సహజ మిది పొదలేజీవులకెల్ల। గట్టిగా జగమునందు కలకాలము।
నట్టటివరదవలె నానాటినీమాయ। కొట్టుక పారగ జొచ్చె కూడినవిజ్ఞానము॥

చ॥ పాపమే సహజము బద్ధసంసారులకెల్ల। కాపురపువిధులలో కలకాలము।
తేపలేనిసముద్రముతెరగున కర్మమెల్లా। మాపురేపు ముంచజొచ్చె మతిలోనిధైర్యము॥

చ॥ లంపటమే సహజము లలి దేహధారులకు। గంపమోపు కోరికెలకలకాలము।
యింపుల శ్రీవేంకటేశ ఇదె నీదాసులని। పంపుసేసి బ్రదికించె ప్రపన్నసుగతి॥